# భారతీయ ఆదివాసి/ గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య లిమిటెడ్ (ట్రైఫెడ్)

# Tribal Cooperative Marketing Development Federation of India Limited (TRIFED)

భారతీయ ఆదివాసి/గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య లిమిటెడ్ (ట్రైఫెడ్), బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1984 (ప్రస్తుతం బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 2002) కింద నమోదు కాబడి 06-08-1987 నాటి నుండి అమలులోకి వచ్చింది. భారత ప్రభుత్వపు సంక్షేమ మంత్రిత్వ శాఖ ( ప్రస్తుతం ఆదివాసి/ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ) యొక్క పరిపాలనా నియంత్రణ కింద ఇది 1988 నుండి పనిచేయడం ప్రారంభించింది.

ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలలో, తన సభ్యుల ప్రయోజనం కోసం, వారికి సేవలనందించడంతో పాటు వారి సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం, వృత్తి పరమైన, ప్రజాస్వామ్య పద్ధతిలోనూ మరియు స్వయం ప్రతిపత్తి గల విధానంతో, ఆదివాసి/ గిరిజన ఉత్పత్తులను స్వయం సహాయక మరియు పరస్పర సహకారం ద్వారా అమ్మకాలను అభివృద్ధి చేయడాన్ని చేపడుతూ ఉండడమే ట్రైఫెడ్ యొక్క ముఖ్యోద్దేశం.

అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలం (2007-08 నుండి 2011-12) యొక్క మార్గసూచక పటం (రోడ్ మ్యాప్) ఈ కింది నాలుగు ప్రధాన కార్యకలాపాలను ట్రైఫెడ్ కు అప్పగించింది.

1. చిల్లర అమ్మకాల అభివృద్ధి.
2. చిన్న తరహా అటవీ ఉత్పత్తుల అమ్మకాల (మార్కెటింగ్) అభివృద్ధి.
3. ఎస్.టి. చేతి వృత్తుల వారికి మరియు ఎమ్.ఎఫ్.పి.ను సమీకరించే వారి నైపుణ్యాన్ని ఆధునీకరించడం మరియు వారి సామర్థ్య పెంపుదల.
4. పరిశోధన మరియు అభివృద్ధి / ఐ.పి.ఆర్. కు సంబంధించిన కార్యకలాపాలు.

ప్రస్తుతం ట్రైఫెడ్ బయట ఏర్పాటు చేసుకున్న 48 అమ్మక సౌకర్యాల (అవుట్ లెట్) ద్వారా తన ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తోంది. ఇందులో 26 తన స్వంతానివే అయివుండి, 14 మాత్రం ఉత్పత్తులను వాడకం పద్ధతిపై, చేతివృత్తులను, హస్తకళలను ప్రోత్సహించే రాష్ట్ర స్థాయి సంస్థల సహకారంతో అమ్ముతోంది. వివిధ ప్రదర్శనలలోనూ మరియు సంతల ద్వారాను ఆదివాసి/ గిరిజన కళలను ప్రోత్సహించడంలో ట్రైఫెడ్ కూడా పాల్గొంటూ వుంటుంది. ఇటువంటిదే మరొకటి ఆదివాసి / గిరిజన కళల మేలా.

ఆదివాసి/ గిరిజనులు తమ మనుగడను సాగించడంలో, వారి ఆహారం, పసుగ్రాసం, పళ్లు, మందులు, ఉండడానికి నివాసాలు, ఇతర ఆచార సంబంధిత వ్యవహారాలు, వినోదాలు మరియు సాంస్కృతిక

కార్యకలాపాల వంటి అవసరాలను తీర్చుకోవడంతో సహా, అడవుల ద్వారానే తమ ఆదాయాన్ని సమకూర్చుకుంటూ ఉంటారు.

"చిన్న తరహా అటవీ ఉత్పత్తి" అంటే కలప కానటువంటి వృక్షాల నుండి దొరికే వాటితో సహా అంటే బొంగులు, బ్రష్ కలప, కలప మొద్దులు, దుంగలు, చేతి కర్రలు, బెత్తాలు వంటి అటవీ ఉత్పత్తులు, టస్సార్లు, పిసిని కాయలు, తేనె, మైనం, లక్క, తెండు లేక కెండు ఆకులు, ఔషధ సంబంధిత మొక్కలు మరియు మూలికలు, వేళ్లు, దుంప గడ్డలు, అటువంటి ఇతర ఉత్పత్తులలో సహా ఉంటాయి. ఎమ్.ఎఫ్.పి. సమీకరణలను చేస్తూ ఉండే వారి నైపుణ్యాలను పెంచుతూ, వారి కౌశల్యాన్ని ఆధునీకరించాలని ట్రైఫెడ్ భావిస్తోంది.

ఎస్.టి. చేతివృత్తుల (ఆర్టిజన్స్) పనివారి నైపుణ్యాన్ని పెంచడానికి, ఆధునీకరించడానికి మరియు వారి సామర్థ్య పెంపుదలకు ట్రైఫెడ్ మూడు దశల శిక్షణలను ఇస్తుంది:

i. ప్రాథమిక స్థాయి శిక్షణ (పి.ఎల్.టి)
ii. పి.ఎల్.టి – కమ్ - డిజైన్ వర్క్ షాప్, అదనపు సామర్థ్య శిక్షణను (పి.ఎల్.టి-డి.డబ్ల్యు.టి-ఆర్.టి)తో అనుసరింపబడుతూ.
iii. డిజైన్ వర్క్ షాప్ శిక్షణ (డి.డబ్ల్యు.టి)

ఎన్.ఎస్.సి. బీజ్ భవన్, ఐ.ఏ.ఆర్.ఐ. ప్రాంగణం, పూసా కాంప్లెక్స్, కొత్త ఢిల్లీ - 110012 వద్ద ట్రైఫెడ్ ఒక నాణ్యతా నియంత్రణా పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పింది. దీని యొక్క పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం దేశీయ నమూనా (శాంపిల్) లను అంటే సుగంధ ద్రవ్యాలను, తేనె మరియు చింతపండు, ఎండు పళ్లు, మూలికా ఉత్పత్తులు, శుద్ధి చేయబడిన మాంస మరియు మత్స్య ఉత్పత్తుల వంటి ఎమ్.ఎఫ్.పి. లను పరిక్షించడానికి మరియు ధృవీకరించడానికి, ఆధునిక/ అధునాతనమైన పరికరాలతో ఏర్పాటు చేయబడి ఉంది.